జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

సోమవారం | 27 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 9

## ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా భోర్కడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్‌లో అధికారికంగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా సమగ్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమ పథకాల సమర్ధ వంతంగా అమలుకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజుకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





### జనగణన-2027లో

# స్వీయ గణనకు అవకాశం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో జనగణన–2027 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన ప్రక్రియకు ఆదివారం నుండి అవకాశం కల్పించినట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జనగణన–2027లో భాగంగా ఏప్రిల్ 26నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణనపై ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వీయ గణన నమోదు ప్రక్రియ పైన మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణన ప్రక్రియ ఆదివారం ఏప్రిల్ 26 నుండి 10 మే 2026 వరకు అందుబాటులో ఉంటుందని ఈ కాలంలో ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు మొదలైన అంశాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చన్నారు. ఈసారి జనగణనలో మొదటిసారిగా స్వీయ గణనను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది దేశాన్ని డిజిటల్ దిశగా తీసుకెళ్లే ముఖ్యమైన అడుగు అని తెలిపారు. స్వీయ గణన ముఖ్యాంశాలు: స్వీయ గణన ద్వారా కుటుంబాలు తమ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. ఈ ప్రక్రియ సురక్షితమైన వెబ్ పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్ మరియు ఓటిపి ఆధారంగా జరుగుతుంది. గృహస్థులు తమ నివాస స్థలాన్ని ( స్టేటు, జిల్లా, విలేజ్ / టౌన్) ఎంపిక చేసి డిజిటల్ మ్యాప్‌లో ఖచ్చితంగా గుర్తించాలి. అడిగే ప్రశ్నలు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండి, అవసరమైన సహాయం కోసం టూల్ టిప్స్ అందుబాటులో ఉంటాయి. వివరాలు పూర్తిగా నమోదు చేసిన తరువాత ప్రత్యేకమైన ఎస్ ఈ ఐ డి/ ఈ మెయిల్ ద్వారా అందుతుంది. ఎన్యూమరేటర్ పాత్ర: స్వీయ గణన

మిగతా 2 లో...

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి నూతన భవనాన్ని ఆదివారం ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జిల్లాలో రైస్ మిల్లర్స్ రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోసం నూతన భవనం ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్స్ యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రత ఉండటం వల్ల వరి ధాన్యం మొత్తం కటింగ్ అవుతుందని కేంద్రం విధించిన షరతులలో కటింగ్ అయినా బియ్యం లేవి ఉండదని,దీంతో రైస్ మిల్లర్లు వారి వద్ద ఉంచుకుంటే తరుగుపోయి నష్టాలు చవిచూస్తారని అలా జరగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి గోదాములలో

మిగతా 2 లో...

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి:
- ఎమ్మెల్యే నాగరాజు



**హసన్‌పర్తి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ప్రారంభించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతును రాజుగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.వరంగల్‌లో నిర్వహించిన రైతు హామీ సభలో ఇచ్చిన మాట

మిగతా 2 లో...

## మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ

### బిజెపి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ మిత్ర పక్షాలు అని బిజెపి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ విమర్శించారు.ఆదివారం బిజెపి ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ హాజరై మాట్లాడుతూ.. ఆది నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని,ఒక వైపు మహిళాలోకం పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది ఆనంద వేడుకలు చేద్దాం అనుకున్న వేళ కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు డీఎంకే టీఎంసీ కమ్యూనిస్ట్ ఇతర పార్టీలు మహిళా బిల్లు ఆమోదం పొందలేదని ఆనందం వ్యక్తం చేయడం

మిగతా 2 లో...

## జనగణన–2027లో స్వీయ గణనకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి...)

చేసినప్పటికీ ఎన్యూమరేటర్ గృహ సందర్శన తప్పనిసరి ఎన్యూమరేటర్ ఎస్ఈ ఐడిను సేకరించి, వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేసి ఫైనల్‌గా సమర్పిస్తారు. హెచ్ఎల్ఓ యాప్ ద్వారా డేటా ధృవీకరణ జరుగుతుంది. ఎస్ఈ చేయని కుటుంబాల వివరాలను ఎన్యూమరేటర్ స్వయంగా నమోదు చేస్తారు. ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు: ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశంలోనే మీ వివరాలను నమోదు చేయాలి. లొకేషన్ మ్యాపింగ్‌ను ఖచ్చితంగా చేయాలి. ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలి. ఫైనల్ సబ్మిట్ చేసే ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలి. తప్పు లొకేషన్ లేదా తప్పు సమాచారం ఇచ్చినట్లయితే డేటా సరిపోలకపోవచ్చు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ఎం. రామరాజు స్వీయ గణన విధానాన్ని వివరించారు. పోర్టల్‌లో లాగిన్ అయి ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేసి, నివాస స్థలాన్ని మ్యాప్‌లో సరిగ్గా గుర్తించి, కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేయాలని తెలిపారు. సమర్పణ అనంతరం లభించే ఎస్ఈ ఐడి ను భద్రపరచుకోవాలని సూచించారు. ప్రజలు స్వయంగా తమ వివరాలు నమోదు చేయడం ద్వారా ఖచ్చితమైన జనగణన సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం తప్పకుండా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఓ చిన్న కోట్య నాయక్, ప్రింట్ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క







(మొదటి పేజీ తరువాయి...)

నిలువ ఉంచుకోవాలని కోరారు. రైస్ మిల్లర్ల సమస్య పట్ల ప్రభుత్వంతో చర్చించి సమస్యలు లేకుండా చూస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి...)

మహిళా లోకం దృష్టిలో ఉందని దానికి కచ్చితంగా వారు బదులు తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు మహిళలకు న్యాయం జరిగేలా చూడలేదని వారి అభివృద్ధిని అడ్డుకునేది కాంగ్రెస్ దాని మిత్రపక్షాలని వారు అన్నారు, దీనికి రాజీవ్ గాంధీ ప్రతిపక్ష పాత్రలో మహిళా బిల్లును వ్యతిరేకించడానికి ఆనాడు ఎక్కువ సమయం పార్లమెంట్లో తీసుకున్నాడని దీన్నిబట్టి కాంగ్రెస్ మహిళల వ్యతిరేకి అని తెలుస్తుందని అంతేకాక జనాభా పెరుగుదలకు అనుగుణంగా సీట్లు పెంచాలని డీలిమిటేషన్ జరపాలని కేంద్రం పరిపాలన సౌలభ్యంగా ఉండాలని చూస్తే దక్షిణాది అన్యాయం జరుగుతుందని లేని



పోని ప్రగాల్బాలు పలికి బిల్లు ఆమోదం పొందకుండా చేశారని అన్నారు. జనాభా ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకొని ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా ఇప్పుడున్న సీట్లలో 50శాతం పెరిగేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చిందని దీని వల్ల మహిళలు జనాభా ప్రతిపాదికన ఎస్సీ,ఎస్టీ,బీసీ సబ్బండ వర్గాల ప్రాతినిధ్యం పార్లమెంట్లో పెరగడం ఇష్టం లేని కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు బిల్లును వ్యతిరేకించాయని అన్నారు. దీనివల్ల ఎటువంటి నష్టం లేదని ప్రజలకు వివరించాలని ఆ పార్టీల కుటీల బుద్ధిని బయట పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు చింతల పూడి భాస్కర్ రెడ్డి ,మహిళా కన్వీనర్ సుమలత,జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకటే, ఉపాధ్యక్షులు బర్త పురం నరేష్,జినుకల కృష్ణాకర్ రావు,లింగంపల్లి శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి సూర్యదేవర విశ్వ నాథ్,జిల్లా నాయకులు పొదెం రవీందర్, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు,పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్,తాడ్వాయి మండల అధ్యక్షుడు లక్ష్మణ్, బిజెపి నాయకులు ప్రేమ్ సింగ్, కత్తి హరీష్,మమన్ యాదవ్, రామ్ కీ,వీరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాందన్ తండలో మెగా హెల్త్ క్యాంప్ ఉచిత వైద్య సేవలు




**వర్ధన్నపేట ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మండలం, రాందన్ తండలో సస్య హాస్పిటల్ సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని దేవా నాయక్ వారసులు గుగులోతు మంగులాల్ మాజీ ఎంపిటిసి , సర్పంచ్ గుగులోతు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో ప్రముఖ వైద్యులు డా. చెరుకు నవీన్ రెడ్డి , డా. ముద్దసాని ప్రియదర్శిని రెడ్డి డా. రాజన్న (పీడియాట్రిక్స్), డా. భారతీదేవి (గైనకాలజిస్ట్) పాల్గొని గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంప్ కు హాజరైన ప్రజలకు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య సమస్యలను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సంతోష్ కుమార్ కూడా పాల్గొని సహకారం అందించారు. స్థానిక ప్రజలు ఈ మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించిన నిర్వాహకులకు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ జయంతి వేడుకలు ఘనంగా



**ఏటూరునాగారం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ నిర్మాణ ప్రాంగణంలో ఆదివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అర్చకులు ఆనంద్ పాండే, కమిటీ సభ్యుల సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, కలశ పూజ, అభిషేకం నిర్వహించడంతో పాటు అమ్మవారికి ఒడిబియ్యం, గాజుల సమర్పణ చేశారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవీ అమ్మవారి జయంతి వైశాఖ మాసంలో రావడం విశేషమని భక్తులు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని నివేదనలు సమర్పించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా వైశ్యులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బచ్చు సతీష్, ప్రధాన కార్యదర్శి గంజి రమేష్, ఉపాధ్యక్షుడు చందు, కోశాధికారి గుంత రమేష్, పెద్దలు బచ్చు సత్యనారాయణ, వెళగందుల మాధవ్, గౌరీ శంకర్, సాంబ శివరావు, సాంబయ్య, వెంకట్రాజం శేఖర్‌లతో పాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రకారం ప్రతి క్వింటాల్‌కు అదనంగా ఐదు వందల రూపాయలు ప్రోత్సాహకంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతు పక్షపాతాన్ని మరోసారి చాటిందన్నారు. తెలంగాణను దేశానికి అన్నం అందించే ధాన్యాగారంగా తీర్చిదిద్దుతున్నామని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. దళారుల మాయమాటలకు లోనుకాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చి న ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన సర్పంచ్ కూకట్ల రాజు



**లింగాల గణపురం, ఏప్రిల్, 26 (ప్రజాజ్యోతి)** మండలంలో ని కుందారం కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన నాయకులు పాలమాకుల కరుణాకర్ అశ్వినిల వివాహం సింగరాజు పల్లి గ్రామ లో తుమ్మ గార్డెన్స్ లో జరగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ కూకట్ల రాజు నూతన వధూవరులను ఆశీర్వదించారు గ్రామ ఉపసర్పంచ్ పాలమాకుల రవి , కుందారం గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల అబ్బ సాయిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ములుగు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** యువత రోడ్డు భద్రత నియమాలు తపాటించాలని ములుగు ఎస్సై ఉపేందర్ రావు అన్నారు. ఆదివారం ములుగు మండలం మదనపల్లి యువత, గ్రామస్తులతో ఎస్సై యు. ఉపేందర్ రావు రోడ్డు భద్రత, గంజాయి వల్ల జరిగే అనర్థాలు, వేసవి కాలంలో స్కూల్ కు సెలవుల వల్ల పిల్లల పట్ల తల్లితండ్రులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధనోత్సవం



**హనుమకొండ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** భద్రకాళి రోడ్డులో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో 333వ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగకు చెందిన 111 సంవత్సరాల హిమాలయ యోగి శ్రీశ్రీ సంతు సదానందగిరి స్వామీజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం అందిస్తూ, కడప జిల్లా బనగానపల్లెలో రవ్వలకొండ ప్రాంతంలో భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని ప్రజలకు తెలియజేసిన మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని తెలిపారు. ఆయన కుల, మత భేదాలు లేకుండా అన్నాజయ్య, సిద్దయ్య, కక్కయ్య, అచ్చమ్మ వంటి శిష్యులను స్వీకరించి సమానత్వాన్ని ప్రబోధించినట్లు వివరించారు. అలాగే కాళికాంబ పద్యరత్నాలను రచించి, స్వయంగా వీరభద్రుని విగ్రహాన్ని చెక్కి ప్రతిష్ఠించి, వడ్రంగి వృత్తి చేస్తూ అష్టాంగ యోగాన్ని సాధించి జీవసమాధిలో ప్రవేశించిన మహాయోగిగా ఆయనను కొనియాడారు.1608లో జన్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి వైశాఖ శుద్ధి నాడు సజీవ సమాధిలో ప్రవేశించి జగత్తు కల్యాణం కోసం యోగనిద్రలో ఉన్నారని స్వామీజీ పేర్కొన్నారు. అలాంటి మహనీయుని ఆరాధనలో విశ్వబ్రాహ్మణులందరూ భాగస్వాములు కావడం విశేషమన్నారు.మారేడోజు సదానంద చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, విశ్వకర్మ వసతి భవన్ ట్రస్ట్ చైర్మన్ రామోజు జయసాగర్, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ భద్రయ్య, భద్రకాళి స్వర్ణకార సంఘం అధ్యక్షులు రుద్రోజు సుగ్రీవ చారి, చొల్లేటి కృష్ణమాచారి, పెందోటు సురేష్, పెంటయ్య చారి తదితరులు పాల్గొన్నారు.గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ.. ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని, విశ్వబ్రాహ్మణులు సంఘటితమై సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధ్యాన మండపం ప్రారంభోత్సవం కూడా నిర్వహించారు. వందలాది మంది విశ్వబ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంతం ప్రచారంతో ధార్మిక చైతన్యం

- హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- ప్రబోధా సేవా సమితి




**హసన్‌పర్తి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):**హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత ప్రచారం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణను ప్రతి హిందువు తన బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరిగి భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేస్తూ ధార్మిక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, ప్రబోధానంద స్వామి ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందించిన గురువని తెలిపారు. త్రైత సిద్ధాంతాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన కృషి విశేషమని చెప్పారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా రెండువందలకు పైగా ప్రసంగాలు, వందకు పైగా గ్రంథాలను రచించి ప్రజలకు ఆధ్యాత్మిక మార్గాన్ని చేరువ చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రమేష్ చారి, రామస్వామి, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ చారి, జ్యోతి, ప్రియాంక, సరిత, పద్మ, అద్వితీయ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ ను పరామర్శించిన నాగుర్ల



**పరకాల, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం మలక్కపేట ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ అంబీరు మహేందర్ తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా తన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.వారితో పాటు నాయకులు నవతా శివాజీ, మల్లారెడ్డి, వీరేశం, రాకేష్, ప్రభు, శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, భరత్, పవన్, అంజి బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విశేషంగా భద్రకాళీ బ్రహ్మోత్సవాలు

- రథసేవ,అన్నదానం, హోమాలతో
- మహాత్రిపురసుందరి అలంకారంలో భద్రకాళి అమ్మవారు
- గౌడ సంఘం ఆధ్వర్యంలో భద్రకాళీ ఘనంగ



**హనుమకొండ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )**వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానం లో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం తో ఎనిమిదవ రోజుకు చేరుకుని అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఉదయం గం. 04-00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి, చతుస్థానార్చన అనంతరం హరిద్రోత్సవం, బలి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రోజు ఉభయదాతలైన తెలంగాణ గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది గౌడ కులస్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. భక్తులు పట్టుబట్టలు, పూలు, పండ్లు శిరస్సుపై ధరించి మేళతాళాలు, వేదమంత్రాల మధ్య ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు.అమ్మవారికి శోడషోపచార పూజ నిర్వహించి, అనంతరం స్నపనమండపంలో అభిషేకం చేశారు. వందలాది నారీమణులచే కుంకుమార్చన నిర్వహించబడింది. తదుపరి గ్రహమఖం, దుర్గా హోమం, లక్ష్మీ హోమాలు జరిపి హరిద్రోత్సవం, బలి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి.ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించబడింది.ముఖ్య అతిథులుగా బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్, బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ బైరి రవికృష్ణ గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎరుకొండ పవన్ గౌడ్, కార్పొరేటర్ శ్రీమతి పోశాల పద్మస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం అమ్మవారికి అర్చనలు, దీక్షా హోమం, బలిహరణ అనంతరం భద్రకాళి మహాత్రిపురసుందరిగా అలంకరించి రథసేవ ఘనంగా నిర్వహించారు. ఈ రథసేవ ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. వందలాది భక్తులు పాల్గొని అమ్మవారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణమంతా "భద్రకాళి శరణం మమ" నామస్మరణతో మారుమోగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ-రాజేశ్వరరావు దంపతులు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ విషయాన్ని కార్య నిర్వహణాధికారి,సహాయ కమిషనర్ శ్రీమతి రామల సునీత తెలిపారు.





## శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**నడి కూడ ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి):**జగద్గురు కాలజ్ఞాన కర్త శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం నడికూడ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైశాఖ శుద్ధ దశమి ఆదివారం రోజున వైభవంగా నిర్వ హించారు. గణపతి పూజ, గోత్రనా మర్చనాలు, బ్రహ్మంగారి సంకల్పం మొదలుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారి చిత్రపటానికి మాలాధారణ, గంధం, పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి పూజా కార్యక్రమాలు యధావిధిగా ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా చేపట్టడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సహాయ కార్యదర్శి బండ్ల రమేష్ చారి, కమిటీ సభ్యులు క్రిష్ణాది సాంబయ్య చారి, కడివెండి రాజు చారి, విఘ్నేష్ చారి, పాల్గొన్నారు

## నేడు ఎరువుల దుకాణాల బంద్



**పరకాల, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి):** డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్లు సోమవారం బంద్ నిర్వహించనున్నారు.తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు పరకాల మండల డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నారని పరకాల మండల అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఓ ఎల్ విధానం, లింక్ ప్రొడక్ట్స్ బలవంతపు విక్రయం, మార్జిన్ పెంపు, హెచ్ టి బిటి కాటన్, ఎక్స్‌పైరీ స్టాక్స్ వంటి సమస్యలు పరిష్కరించాలని డీలర్లు డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని దుకాణాలు మూసివేయనున్నారు.రైతులు, ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఎల్లాపూర్ వంతెనపై నుంచి బోల్తా పడిన ఆటో





**హసన్‌పర్తి,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ):**హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ వంతెనపై విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారి జామున సుమా రు 2గంటలకు హసన్‌పర్తి వైపు నుంచి వేములవాడ వెళ్తున్న TS27T8436 నెంబరు గల ఆటో అదుపు తప్పి వంతెనపై నుంచి కింద పడింది. ఈ ప్రమాదంలో ముప్పారం గ్రామానికి చెందిన ముంజి ఈనోక్ (13) తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం, ఈనోక్ తన మేనమామ బాలరాజుతో కలిసి వేములవాడకు వెళ్తుండగా, వంతెనపై డ్రైవర్‌కు అకస్మాత్తుగా కళ్లకు చీకటి రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఈనోక్‌కు రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం. ఆటోలో డ్రైవర్‌తో పాటు మామ-అల్లుడు ఇద్దరూ ఉన్నట్లు తెలిసింది.సమాచారం అందుకున్న వెంటనే జీఎంహెచ్ 108 అంబులెన్సు సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మమత పైలట్ బిక్షపతి ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని ప్రథమ చికిత్స అనంతరం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వంతెనపై భద్రతా చర్యలు బలోపేతం చేయాలని వారు కోరుతున్నారు.

## ఫర్టిలైజర్ షాపులకు బంద్ పిలుపు

- స్వచ్ఛందంగా మూసివేతకు డీలర్లకు విజ్ఞప్తి
- రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలం సత్యనారాయణ రెడ్డి




**వరంగల్ సిటీ. ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి ):**వరంగల్ జిల్లా ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివనగర్‌లోని అసోసియేషన్ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత మరియు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్లు ఇచ్చిన బంద్ పిలుపుకు మద్దతుగా వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను సోమవారం స్వచ్ఛందంగా మూసివేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలం సత్యనారాయణ రెడ్డి డీలర్లను కోరారు.ఎరువుల సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు పల్లె రాజేందర్ రెడ్డి, గాయపు రాంచంద్రారెడ్డి, జిల్లా కోశాధికారి బి.యన్. రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లాహోటి, అచ్చ పరమేశ్వర్, కల్చరల్ సెక్రటరీలు దేసు ప్రవీణ్, ముక్కెర యతీష్, జాయింట్ సెక్రటరీ గోమాత సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంబరాలు

- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**హసన్‌పర్తి,ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకోవడంతో మండల కేంద్రంతో పాటు పైడిపల్లి గ్రామంలో కార్మికులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశా రు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు కూడా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నాగరాజు మాట్లాడుతూ, గత పాలనలో ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తు త ప్రజా ప్రభుత్వం కార్మికుల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పదకొండు శాతం వేతన సవరణ ప్రకటించడం, సంఘాల ఎన్నికలకు అనుమతి ఇవ్వడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలు కార్మికుల కుటుంబాల్లో విశ్వాసాన్ని పెంపొందించాయని అన్నారు.మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ప్రజాదరణ పొందుతోందని వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం

- జల బిందెలతో గౌడ సంఘం సభ్యులు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మూడు రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పెద్ద పండుగ (పంచమ వార్షికోత్సవం) ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. మొదటగా గౌడ కులస్తులు జల బిందెలతో ర్యాలీగా వెళ్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. అనంతరం హోమం పూజలను పూజారులు శాస్త్రో యుక్తంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణమంతా కోలాహలంగా మారింది. అనంతరం పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు మహిళలు, పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి

- నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ రవి, ఆర్య వైశ్య ప్రతినిధులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి ):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి అదనపు కలెక్టర్ ఎన్ రవి, ఆర్య వైశ్య ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమగ ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆర్యవైశ్యుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా యువజన క్రీడ అధికారి కొత్త ప్రశాంత్, ఆవోపా జిల్లా అధ్యక్షులు దొంతుల ఈశ్వరయ్య, కార్యదర్శి భాస్కర్ రావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్, కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, కోశాధికారి వీరయ్య, గంప రజిత, పోకల దేవి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహాసభ ప్రెసిడెంట్ అంచూరి విజయ్ కుమార్, ఏసీపీఎస్ ప్రెసిడెంట్ నాగమల్ల మధుకర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చకిలం రాజేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మూడేళ్ల బాలుడు మృతి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**పాము కాటుకు మూడేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై ఈ. నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దామెర గ్రామానికి చెందిన వంగ అనిల్ అనితలకు ఇద్దరు కుమారులు తేదీ శనివారం రోజున చిన్న కుమారుడైన మన్విత్ యాదవ్ (3) అనే బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది. వెంటనే బాలుడు తల్లికి చెప్పడంతో హుటాహుటిన భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ప్రైవేట్ ఆసుపత్రి కి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. తొందరగా స్పందించిన 108 సిబ్బంది బాలుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఎంజీఎం వైద్యులు చూసి పరిశీలించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. బాలుడును మృతి చెందిన సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు పర్యతమై శోక సంద్రములో మునిగిపోయారు అతి చిన్న వయసులో బాలుడు పాముకాటుకు బలి కావడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర దిగ్రాంతానికి గురి అయినారు.

## విద్యార్థుల సమస్యలకై బీఆర్ఎస్వీ పోరుబాట

- మాజీ ఎమ్మెల్యే చల్లా




**హనుమకొండ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి ):** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్వీ నిర్వహించనున్న పోరుబాటకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండలోని తన నివాసంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కింద సుమారు రూ.8 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండటంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఉన్నత విద్య లేదా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విద్యార్థుల సమస్యల దృష్ట్యా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):** మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని జామా మజీద్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షుడు హలీం, కోశాధికారి ఇస్మాయిల్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ వాజీద్, సంఘం సభ్యులు నయీమోద్దీన్, సర్వర్, సయ్యద్ రఫీక్, ఫైసల్ ,జుబేర్, ఇమాం, కాంగ్రెస్ నాయకులు కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, పెద్దమ్మ నరసింహరాములు, వెంకటస్వామి, గరిగె రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ లేకపోతే కవితకు రాజకీయ గుర్తింపు లేదు

- సర్పంచ్ తుడుం రాజు



**శాయంపేట ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** కేసీఆర్ లేకపోతే కవితకు రాజకీయ గుర్తింపు లేదని, అధికార దాహంతోనే ఆమె పార్టీ పెట్టారని ఉప సర్పంచ్ తుడుం రాజు ఆరోపించారు.కవిత తన తండ్రి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీని వీడి, కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర సేన'(టిఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఆమెపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధానంగా 2026 ఏప్రిల్ నెలలో జరిగిన పరిణామాల్లో కవితపై విమర్శించారు.కవిత కాంగ్రెస్ అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్‌రావులపై ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, హరీష్‌రావు తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి కష్టపడ్డారని, కవితకు ఆయన్ను విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.కవిత పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. లిక్కర్ కేసు సమయంలో పార్టీ ఆమెకు అండగా నిలిచినా, ఇప్పుడు పార్టీని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు.ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్,హరీష్‌రావులను లక్ష్యంగా చేసుకోని,ఆమె ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తున్నారని, పార్టీని బలహీనపరుస్తున్నారు,ఢిల్లీలో సీనియర్ నాయకులు కేటీ రామారావు,టి హరీష్ రావు ఆమెకు అండగా నిలిచారని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తల సహనానికి హద్దులు ఉంటాయని హెచ్చరించారు.

# కోట్ల రూపాయలు దండుకున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం,జి ఎస్ ఆర్



**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి:** గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కాళేశ్వరం పేరుతో కోట్లు దండుకున్నదని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు ఆరోపించారు. ఆదివారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అదేవిధంగా కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని అన్నారు. సన్నధాన్యాన్ని పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు స్పష్టం చేశారు. భూపాలపల్లి నుండి గూడెపాడు వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. చలి వాగు ప్రాజెక్టును నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని అన్నారు.గత ప్రభుత్వం ఎనిమిది కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసింది అని విమర్శించారు. రాష్ట్రం అప్పుల పాలైన కానీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చేయలేదని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేద ని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ కుటుంబ పార్టీగా మారిందని, చివరికి తలో పార్టీ పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను పేద ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఏవో ప్రియదర్శిని పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి వైస్ చైర్మన్ రవీందర్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి సర్పంచులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కల్లెడలో గడ్డివాము దగ్ధం.. రైతు ఆవేదన



**పర్వతగిరి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన రైతు ఆదొండ సాయిలుకు చెందిన సుమారు 8 ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతైంది. తెలియని కారణాలతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, కొద్దిసేపట్లోనే మొత్తం గడ్డివాము కాలిపోయింది.ఈ ఘటనపై సాయిలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పంటించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో తనకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు. స్థానికులు గమనించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. సంఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించగా, దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు సాయిలు కోరుతున్నారు.

# బాధవత్ నరేష్ కు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం

- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్ )గ్రామంలో ఆదివారంఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పిటల్ లో చికిత్స తీసుకొని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధవత్ నరేష్ అతని కూతురు ను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఐత జంపి, సాయి కిరణ్, బోయిని అనిల్ స్థానిక నాయకులు అయిన సర్పంచ్ గుగులోత్ రమేష్ ఉప సర్పంచ్ గోవింద్, పార్టీ ముఖ్య నాయకులు బాధవత్ బాలు, బాధవత్ సుమన్, బాధవత్ బాద్రు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం వేడుకలలో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 26ప్రజా జ్యోతి**రాయపర్తి మండలంలోని పేరికవేడు గ్రామంలో ఆదివారం నూతన గృహప్రవేశం వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.వల్లెపు అనిత–యాదగిరి మరియు దురిశెట్టి లక్ష్మి–యాకయ్య దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారికి పట్టువస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.అనంతరం అదే గ్రామంలోని గుంటూరుపల్లి చిన్నారుల పంచెకట్టు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్‌గా కందడి సంతోష్ రెడ్డి నియామకం



**ఏటూరు నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఐటీ సెల్ కన్వీనర్‌గా ఏటూరు నాగారం మండలం శివపురం గ్రామానికి చెందిన కందడి సంతోష్ రెడ్డిని నియమించారు. రాష్ట్ర కమిటీలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఐటీ సెల్ కన్వీనర్‌గా నియమించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం, ముఖ్యంగా డిజిటల్ వేదికల ద్వారా రైతు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు పాత్ర పోషిస్తానని సంతోష్ రెడ్డి పేర్కొన్నారు.

# రాయపర్తిలో ప్రారంభమైన 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్)

- క్షేత్ర స్థాయిలో పర్యటించి స్వీయ గణన పై అవగాహన కల్పించిన తాసిల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** రాయపర్తి,మండల పరిధిలోని రాగన్నగూడెం గ్రామంలో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ ఎం. శ్రీనివాస్ ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, తహసిల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథుల సమక్షంలో..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి పాల్గొన్నారు. వారు తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా గ్రామస్తులకు ఈ ప్రక్రియపై స్ఫూర్తిని నింపారు.తహసిల్దార్ సూచనలు ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో మండల గిర్దావార్లు (ఆర్ ఐ) చంద్రమోహన్, సంధ్యారాణి,ఎంపీఎస్ఓ (MPSO) కళ్యాణ్, జి.పి.ఓలు పూజారి సురేష్, సంజీవయ్య, కారోబార్ రామచంద్రయ్య మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల పై దాడులు ఆపాలి

- పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్



**ఏటూరు నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవా పి. ఎల్లేషా సుప్రీం కోర్టు తీర్పుపై స్పందిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ అట్రాసిటీ చట్టం వర్తించదని ఒక బెంచ్ ఇచ్చిన తీర్పు తుది నిర్ణయం కాదని, పూర్తి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హెచ్చరించారు.దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, వారికి ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని ఎల్లేషా డిమాండ్ చేశారు. అలాగే రెడ్డి, కమ్మ, కాపు వంటి ఫార్వర్డ్ కులాలకు కూడా బీసీ హోదా కల్పించాలని కోరారు. సమాజంలో అందరికీ సమాన న్యాయం జరగాలని ఆయన అన్నారు.కొంత మంది శక్తులు కావాలనే దళితుల హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే రోజుల్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి నిరసనలు తెలియజేస్తామని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా కల్పించిన మత స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం పాటించడం లేదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ మార్గదర్శకాలను గౌరవించాలని ఆయన పేర్కొన్నారు.దళిత క్రైస్తవులు, సంబంధించిన సుప్రీం కోర్టు తొలి బెంచ్ తీర్పును కొట్టివేయాలని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది.

# ఐటిడీఏ పిఓగా లెనిన్ వత్సల్ టొప్పో బాధ్యతల స్వీకారం



**ఏటూరునాగారం, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారిగా 2021 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన లెనిన్ వత్సల్ టొప్పో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఐటిడీఏ కార్యాలయంలో ఆయన రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు.ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పనిచేసిన లెనిన్ వత్సల్ టొప్పో,తన అనుభవంతో ఐటిడీఏ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.పరిపాలనలో అనుభవం కలిగినఆయనను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారిగా నియమించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఏటూరు నాగారం ఐటిడీఏ పరిధిలో గిరిజన సంక్షేమం, విద్య, ఆరోగ్యం,మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు అమలవుతున్నాయి.కొత్త ప్రాజెక్ట్ అధికారి బాధ్యతలు స్వీకరించి అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని అధికారులు గిరిజనులు భావిస్తున్నారు. ఐటిడీఏ కార్యాలయం పలు శాఖల ను పరిశీలించి శాఖల పనితీరు అడిగి తెలుసుకున్నారు.ఐటిడీఏ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ప్రజలు గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏట రాజ్ కుమార్,శ్రీనివాస్(మేనేజర్), ఏపీఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**రాయపర్తి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మై లారం గ్రామంలో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,వార్డ్ మెంబెర్ గాడి పెల్లి రాములు కూతురు ప్రత్యూష – రాజా అరవింద్ నిశ్చితర్థ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ ను అందించి, శుభాకాంక్షలు తెలిపినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకు లు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌ డ్, మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, గబ్బేట యాకయ్య, తాటికాయల కేతమ్మ, చిర్ర బిక్ష పతి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, లింగల శ్రీనివాస్, శివ కుమార్, ఐత జంపి, సాయి కిరణ్, బోయిని అనిల్ పాల్గొన్నారు.

## బీసీ కాలనీ విద్యుత్ కష్టాలకు చెక్

- ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**నెక్కొండ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)**నెక్కొండ పట్టణంలోని బీసీ కాలనీ వాసుల దశాబ్దాల విద్యుత్ సమస్య పరిష్కారమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకువచ్చామని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సూర్య థియేటర్ వెనుక ఉన్న కాలనీలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డితో కలిసి ఆయన 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. గతంలో అప్పలరావుపేట ఫీడర్ వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ, ఇప్పుడు నెక్కొండ ఫీడర్ ద్వారా 24 గంటల నిరంతర విద్యుత్ అందేలా చర్యలు తీసుకున్నామని, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూనే, ప్రభుత్వ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ వి.శ్రీధర్, ఏఈ చిరంజీవి, గ్రామ కార్యదర్శి దెయ్యాల సదానందం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరీ సాయికృష్ణ, పలువురు వార్డు సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## లియాఫీ 1964 వరంగల్ డివిజన్ లో నూతన బాధ్యతలు

- మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ గా ఆవునూరి కుమారస్వామి నియామకం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):**భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ అధ్యక్షతన శనివారం నగరంలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ కమిటీలో పలు కీలక పదవులకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ గా నగరంలోని ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన ఆవునూరి కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యక్రమాలు, ఏజెంట్ల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ యూనియన్ బలోపేతం, ఏజెంట్ల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్, రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాస్ మరియు ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి రైతులు మద్దతు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా గన్నీ బ్యాగులు తక్షణమే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయించిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాజకీయ పరిణామాలపై కూడా ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై మాట్లాడుతూ, అది స్వతంత్ర పార్టీ కాదని, "కేసీఆర్ విసిరిన బాణమే కవిత" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత పదిహేనేళ్లుగా దోచుకున్న సొమ్మును ఎలా పంచుకోవాలనే విషయంలో వచ్చిన విభేదాల వల్లే బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి కొత్త పార్టీలు పెడుతున్నారని ఆయన విమర్శించారు. కవిత ఏర్పాటు చేసిన పార్టీ కూడా కేసీఆర్ వ్యూహంలో భాగమేనని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఈ కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో భారీగా కూడబెట్టిన అక్రమ సంపాదన పంపకాలపై వచ్చిన మనస్పర్థల వల్లే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలనకు ప్రజల నుంచి పూర్తి స్థాయి ఆదరణ లభిస్తోందని, అందువల్లే బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోయి నామరూపాలు లేకుండా పోయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఇలాంటి రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఓ నీరజ, సొసైటీ ఇంచార్జ్ కీరునాయక్, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కమిషనర్ జోనా, తహశీల్దార్ విజయసాగర్, వైస్ చైర్ పర్సన్ శిభా రాణి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి,పి.ఏ.సి.ఎస్ మాజీ చైర్మన్ రాజేష్ ఖన్నా,కౌన్సిలర్స్ పాపారావు,కమిలి ఖీమా నాయక్,తుమ్మల అరుణ,రమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని క్యాట్రల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన మహమ్మద్ సుభాని – ఇబ్రహీం ల నూతన ఇందిరమ్మ ఇంటిలో గృహ ప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ మరియు పట్టణ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే  అన్నారు. గృహం ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం మరియు స్థిరత్వానికి ప్రతీక అని, అలాంటి స్వంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్కజొన్న రైతుల గోస: కొనుగోలు కేంద్రాలు లేక పడిగాపులు

- చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి: గటిక అజయ్ కుమార్, సంగని సూరయ్య డిమాండ్

**నెక్కొండ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**నెక్కొండ మండలంలోని పనికర గ్రామం వద్ద మక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా రైతులు తమ పంటను రోడ్ల పక్కనే ఉంచి రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మక్కజొన్న నిల్వ కేంద్రాల వద్ద పరిస్థితిని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మాజీ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతుల జీవితాలు అతలాకుతలమవుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం అలంకానిపేట, దీక్షకుంట్ల వంటి ప్రాంతాల్లో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచిందని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసిందని ఆరోపించారు. నెక్కొండ మార్కెట్ లో కాంటాలు జరగకపోవడంతో మక్కజొన్న ట్రాక్టర్లు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, పోలీసులు బలవంతంగా ట్రాక్టర్లను గుంతలమయమైన పనికర గుట్ట ప్రాంతానికి తరలించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఏప్రిల్ 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో, గుట్ట నుంచి వచ్చే వరద నీటికి తమ పంట కొట్టుకుపోతుందేమోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, మార్క్ ఫెడ్ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పనికర గుట్ట వద్ద ఉన్న మక్కజొన్నను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన విరస్వామి, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన విరభద్రం, బక్కి కుమారస్వామి, ఈదునూరి వెంకన్న, దుగ్యల శ్రీనివాస్, చిలుపూరి వెంకన్న, చిలుపూరి ప్రశాంత్, తిప్పని సుభాష్, చెట్టబోయిన అభి, ధనుంజయ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ





**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు టీపీటీ ద్వారా స్వీయ గణన విధానం, దాని ప్రాముఖ్యతపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26నుంచి మే 10వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సమయ పాలన, ఖచ్చితత్వం పెరగడమే కాకుండా పారదర్శకత కూడా మెరుగు పడుతుందని పేర్కొన్నారు.ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చా ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు.తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్ర పరచాలన్నారు. మే 11 తర్వాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.స్వీయ గణనలో కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అంశాలను సరిగ్గా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఖచ్చితమైన డేటా అందు బాటులోకి వస్తుందని తెలిపారు. అధికారులు ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధులు కూడా స్వీయ గణన పై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెన్సెస్ అవేర్నెస్ లో భాగంగా క్యాప్ లు పంపిణీ చేసి విస్తృతంగా అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంల అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడి పుష్పలత, దుర్గరాజ్ సుభాష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్ వివిధ శాఖల అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగణన 2027 సర్వేకు ప్రజల సహకారం అవసరం

- చైర్మన్ సారంగపాణి.



**వర్ధన్నపేట ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరగనున్న జనగణన–2027 సర్వే కార్యక్రమాన్ని ప్రజలందరూ భాగస్వామ్యంగా తీసుకుని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కోరారు.భారతదేశంలో నిర్వహించనున్న జనగణన–2027 కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్) ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగనుంది. ఈ దశలో ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. అనంతరం మే 11 నుంచి జూన్ 9 వరకు గణన అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ జనగణన సర్వే ప్రభుత్వానికి ప్రజల జీవన పరిస్థితులను అంచనా వేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.అందువల్ల ఈ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కౌన్సిలర్లు ముందుండాలని, అలాగే ప్రజలు సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, మాలోతు దేవేందర్, అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘర్షణలో గాయపడిన బీజేపీ నాయకుడు అనిల్ కుమార్‌కు పరామర్శ

- త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించిన జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం తెలియజేయడానికి వెళ్లిన సందర్భంలో చోటుచేసుకున్న ఉద్రిక్త ఘటనలో బీజేపీ వరంగల్ జిల్లా నాయకుడు శేర్ల అనిల్ కుమార్ తీవ్రంగా గాయపడి ఎడమ కాలి రెండు ఎముకలు విరిగి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ప్రజల బాధలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వెళ్లిన ఈ కార్యక్రమంలో ఘర్షణకు దారితీయడం దురదృష్టకరమని అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుండే నాయకులపై ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసే నాయకులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల సూచనలను కచ్చితంగా పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టాలని అనిల్ కుమార్‌కు సూచించారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జర్నలిస్ట్ రావుల నరేష్, బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్,దూడే పరమేశ్వర్, మోహనా చారి మరియు పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అనిల్ కుమార్ త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గృహ పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

- ముందస్తు చెల్లింపులకు 5% రిబేట్



**వర్ధన్నపేట ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో గృహ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషన ర్ ఇ. జోనా సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గృహ పన్నులను ముందస్తుగా చెల్లించే పన్నుదారులకు ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రిబేట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ రిబేట్ అవకాశం 31 ఏప్రిల్ 2026 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.వా ర్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన కమిషనర్ పలు కీల క సూచనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో గృహ పన్నులను 100 శాతం వసూలు చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి పన్ను చెల్లింపులపై అవగాహన కల్పించాలని సూచించారు. ముందస్తు చెల్లింపులకు ప్రోత్సాహకంగా 5 శాతం రిబేట్ గురించి ప్రజలకు వివరంగా తెలియజేయాలని చె ప్పారు.అదేవిధంగా, వసూలు చేసే ప్రతి పన్నుకు తప్పనిసరిగా అధికారిక రసీ దు లు ఇవ్వాలని స్పష్టం చేశారు. గృహ పన్నులను సమయానికి చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని కోరారు. రిబేట్ సదుపాయాన్ని వినియోగించుకొని ముందుగానే పన్నులు చెల్లించాలని పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు.

## ఏజెంట్ల సంక్షేమం కోసం లియాఫీ 1964 కృషి

- డివిజన్ కమిటీలో నూతన నియామకాలు
- డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం నగరంలోని శంభునిపేట వారాహి కన్వెన్షన్ హాల్ లో శనివారం ఘనంగా జరిగింది. డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ అభివృద్ధి, ఏజెంట్ల హక్కుల సాధనకు మరింత బలోపేతం చేసే దిశగా పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు. డివిజన్ ఉపాధ్యక్షుడిగా రాజేశం (పరకాల), డివిజన్ ప్రింట్ మీడియా అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్‌గా ఆవునూరి కుమారస్వామి(వరంగల్ 2), ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా తాళ్లపల్లి సరస్వతి, సంయుక్త కార్యదర్శిగా ప్రతిమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు ఏజెంట్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో అధ్యక్షుడు పులి సుధాకర్, అఖిల భారత కార్యవర్గ సభ్యుడు వై.వి. కృష్ణారావు తదితరులు మాట్లాడుతూ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరాన్ని సంక్షిప్తంగా ప్రస్తావించారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఏజెంట్లకు మెడికల్ లైన్ గ్రూప్ ఇన్సూరెన్స్ పరిమితి పెంపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులు, 13 బ్రాంచ్‌ల ప్రతినిధులు, మహిళా నాయకులు, సుమారు 150 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.


## వివాహ వేడుకకు హాజరైన జల్లి సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని జల్లి గ్రామం జల్లి తండాకు చెందిన జరుపుల చందన – అనిల్ ల వివాహ మహోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివాహ బంధంతో ఒక్కటైన చందన, అనిల్ లు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు మెంబర్ రఘుపతి కూడా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ వేడుకలో పోలిశెట్టి చిట్టిబాబు, ఎండి నిజం, కొర్ర మోహన్, జరుపుల ప్రవీణ్, బానోత్ జాత్రు, జరుపుల స్వామి, రమేష్, కొర్ర బద్రు, జరుపుల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**తరిగొప్పుల ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కేంద్రంలోని తరిగొప్పుల గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి ఆహ్వాన మేరకు నిర్వహిస్తున్న దుర్గమ్మ ఉత్సవాలకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తరిగొప్పుల గ్రామంలోని దుర్గమ్మ మాత ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్, కొమరవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి, తరిగొప్పుల కాంగ్రెస్ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి జిల్లా నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీమతి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు ఘనంగా



**గోవిందరావుపేట, /ములుగు ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** వాసవీ మాత జయంతి సందర్భంగా గోవిందరావు పేట మండలంలో ఆర్యవైశ్య సోదరి సోదరులు భక్తి శ్రద్ధలతో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.పస్రా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలాభిషేకం చేశారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు చల్లటి త్రాగు నీరు, మజ్జిగ,అరటిపండ్లు,బిస్కెట్లు ఎస్సై చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో ఆర్య వైశ్యులు అంగరంగవైభవంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యదా రమేష్, జి.భానుప్రకాశ్,ఎస్. మాచ గిరిస్వామి,వై.శ్రీధర్,ఎన్. రాజేందర్, టి.రాజు, ఏ.సాయిరాం,సురేష్,చంద్రశేఖర్, రామకృష్ణ,నవీన్,చంటి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారిలో స్వాతి,కళ,రమా దేవి,శ్రీదేవి,జ్యోతి,సుచరిత, పద్మ, రాధికా, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**పాలకుర్తి ఏప్రిల్ 26 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఫాతిమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేకరకాల జబ్బులతో బాధపడుతున్నారని పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాంతంలో ఉన్న ఫాతిమా మల్టీస్ స్పెషల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో 150 మంది పేషంట్లకు ఉచిత పరీక్షలు నిర్వ హించి మందులు ఇవ్వడం జరిగిందని వైద్యులు డాక్టర్ అనూష తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కాజీపేట ఫాతిమా మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో అన్ని రకాల జబ్బులకు ఉచిత టెస్టులు వైద్యం నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రణీత్, డాక్టర్ సురేష్‌రెడ్డి ఎమ్మెస్ ఆర్థోపెడిక్, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ మామిండ్ల లక్ష్మణ్ ప్రజలు పాల్గొ న్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



**ఏ టూరునాగార ం, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో 1500 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారికి సేవలు అందించారు.ఈ మహోత్సవం భక్తి,ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు గాదె శంకరాచారి,లింగాచారి, కందుకూరి సుధాకర్, రమేష్, బ్రమ్మం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లుల గృహప్రవేశం

- పేద ప్రజల ఇళ్ల కలలు సాకారం



**వాజేడు,ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలపరిధిలోని జగన్నాధ పురం గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులు నిర్మాణ పనులను పూర్తి చేసుకోవడంతో గృహ ప్రవేశాన్ని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కొంగాల సర్పంచ్ కళ్యాణి చేతులమీదుగా రొడ్డ అశోక్, బద్ది శ్రీకాంత్ లకు చెందిన రెండు ఇండ్లను ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.నూతనంగా గృహప్రవేశం చేసిన దంపతులకు కాంగ్రెస్ పార్టీ తరపున నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లులను మంజూరు చేసి గూడు లేని వారికి నీడను కల్పించడం జరిగిందని, ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొంగాల ఉపసర్పంచ్ నగేష్, వాజేడునాగారం మాజీ సర్పంచ్ తల్లాడి ఆది నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాళీకృష్ణ, గ్రామస్తులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి




**ములుగు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకొని బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మైనారిటీ గురుకుల పాఠశాల అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.గురుకులంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం రుచికరమైన,పోషకాలతో కూడినభోజనం అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక అరబిక్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనారిటీలు తమ విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయినిలు, ముస్లిం మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి ఏప్రిల్ 26 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆర్యవైశ్య ఆరాధ్య కులదేవత శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వ హించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వ రి అమ్మవారి జయంతి ఉత్సవాలను అధికారికం గా నిర్వహించాలని ప్రకటించిన ప్రకటించిన శుభ సందర్భంగా ముఖ్య మంత్రి, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, కాల్వ సుజా త ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు ఆర్య వైశ్య పట్టణ,యువజన సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించా రు.అనంతరం ఆర్యవైశ్య నాయకులుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చైర్పర్సన్ గా కాల్వ సుజాత, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, సహకారంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కులస్తులకు పెద్దపీట వేశారని గత ప్రభుత్వాలు వైశ్యులను గుర్తించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహమే తోడుగా..ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత..!

- ప్రమాదంలో కాలు కోల్పోయిన మిత్రుడికి రూ.26 వేల ఆర్థిక సాయం..
- కృత్రిమ కాలు కోసం ఆటో డ్రైవర్ ఎదురు చూపు
- దాతలు స్పందించాలని వేడుకోలు





**సంగెం,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** చిన్ననాడు కలిసి చదువుకున్న స్నేహం,ఆపదలో ఉన్న మిత్రుడిని చూసి చలించిపోయింది.రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి జీవనాధారం కోల్పోయిన ఓ మిత్రుడికి తోటి స్నేహితులు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. సంగెం మండలం ముమ్మడివరం గ్రామానికి చెందిన అవనిగంటి సారంగం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు.గత ఏడాది కూతురి వివాహం కోసం చేసిన అప్పులు ఇంకా తీరకముందే,మొండ్రాయి–మచ్చాపురం మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో సారంగం తన కాలును కోల్పోయాడు. కాలు తొలగించడంతో కదలలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న మొండ్రాయి ప్రాథమికోన్నత పాఠశాల(7వ తరగతి)మరియు సంగెం ప్రభుత్వ పాఠశాలలో (1992–1993 పదో తరగతి బ్యాచ్)పూర్వ విద్యార్థులు స్పందించారు.తమ మిత్రుడి పరిస్థితి పై చర్చించుకుని,అందరూ కలిసి రూ. 26,000 నగదును సేకరించారు.ఆదివారం సారంగం నివాసానికి వెళ్లి సదరు మొత్తాన్ని అందజేసి,ధైర్యం చెప్పారు.

**కృత్రిమ కాలు కోసం ఎదురుచూపు:**
సారంగం తన ఆవేదనను వ్యక్తపరుస్తూ.."కుటుంబానికి భారం కాకుండా ఉండాలంటే నాకు కృత్రిమ కాలు అవసరం.దాతలు ఎవరైనా స్పందించి కృత్రిమ కాలు అమర్చడానికి సహాయం చేయాలని"వేడుకుంటున్నాడు ఆర్థికంగా చేయూతనివ్వదలచిన వారు 9381153437నంబరును సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కోటేశ్వర్,గన్ను సంపత్, మెట్టుపల్లి కుమారస్వామి,బొజ్జ సురేశ్,మచ్చిక వెంకటేశ్వర్లు,మడత భాస్కర్,రౌతు రమేష్,మడత సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )**మండలంలోని బోజేర్వు గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్ – స్వప్న దంపతుల కుమార్తె అఖిల వివాహం కోటితో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కొత్త దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, స్థానిక సర్పంచ్ యాట సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డల బిక్షపతి,మాజీ సొసైటీ డైరెక్టర్ ముసుకు ఐలయ్య, నాలుగోవ వార్డు మెంబర్ ఇట్టబోయిన రాజు, ఉప సర్పంచ్ పెద్దబోయిన ఎల్లయ్య, పిండి నాగరాజు, గ్రామ నాయకులు బిక్షపతితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం మరియు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఏప్రిల్ 26.**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మంత్రి పొన్నం చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భక్త కరుణాకర్ నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, అనంతరం ఆర్టీసీ కార్మిక సోదరులకు కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచి సంబరాలు చేసినారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూఆర్టీసీ కార్మిక సోదరులకు ఇది చారిత్రక రోజు.. మాటలు చెప్పి మోసం చేసిన గత పాలకుల కళ్ళు తెరిపించిన రోజు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నేడు ఆర్టీసీ విలీనం, 11% పీఆర్సీ సాకారమయ్యాయి. ఇది కార్మిక పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనం. దశాబ్దాలుగా కన్నీళ్లు పెట్టుకున్న ఆర్టీసీ కుటుంబాల్లో నేడు వెలుగులు నింపాం. కార్మికుల ఉసురు పోసుకున్న వాళ్లకు ఇది చెంపపెట్టు. మా ప్రభుత్వం ఎప్పుడూ కార్మికుల పక్షానే ఉంటుంది అని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల యొక్క సమస్యల పరిష్కరించి వారి గోడు విన్నారు.వారి బతుకులు మార్చారు. ప్రభుత్వంలో విలీనం అంటే మాకు ఉద్యోగ భద్రత. 11% పీఆర్సీ అంటే మా పిల్లల భవిష్యత్తు. మా కుటుంబాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లా ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావద్దేవన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు రాజిరెడ్డి భువన సుందర్ రాజయ్య సమ్మయ్య, స్వప్న రెడ్డి లక్ష్మి వెంకీ యాదవ్ మధు వంశీ, దొడ్డికిష్టయ్య పంతగని సమ్మయ్య అన్నపురెడ్డి మహేష్ రెడ్డి దాసరి శ్రీహరి వెన్నెల రవీందర్ ల ప్రేమ్ కుమార్ భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శీను కౌన్సిలర్లు రాధా శారద కురిమిళ్ళ శీను బొడ్డు అశోక్ పృధ్వీరాజ్ మేకల బిక్షపతి ఎన్ ఎస్ యు ఐ నాయకులు సురేష్ అఖిల్ రాజు నాగరాజు భాస్కర్ వినోద్ తిరుపతి

## జనగామ డిసిపి ఆఫీసులో ఘనంగా వాసవి మాత జయంతి



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని ఆదివారం డిసిపి ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి డీసీపీ రాజా మహేంద్ర నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆఫీస్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసి కె. సంపత్, జి.ప్రసాద్, తాటికొండ రవి, డ్రైవర్ శ్రీను, గన్మెన్ శ్రీను, ఏ ఆర్ గాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఆవిష్కరించాలి
- మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న పిలుపు



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )**భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఏప్రిల్ 27న మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఉదయం 8గంటలకు మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలకు రంగులు వేసి, సిద్ధం చేసిన అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించాలి.ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన వేడుకలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవం



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 ( ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిధి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి చిత్ర పటానికి పూలమాల వేసి అలంకరించారు. ఇంచార్జి యువజన,క్రీడల అభివృద్ధి శాఖ అధికారి కోదండ రాములు, ఆర్య వైశ్య సంఘం కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సమావేశం

- డాక్టర్ వీరమనేని సంపత్ రావుకు 'హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్' అవార్డు ప్రదానం






**మల్హార్, ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మార్గదర్శి హైస్కూల్‌లో ఆదివారం హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తిర్రి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జ్యోతిష్య రెడ్డి, నేషనల్ ఉమెన్ రైట్స్ యాంటీ కరప్షన్ అధ్యక్షులు డాక్టర్ వీరమనేని సంపత్ రావు హాజరయ్యారు.మానవ హక్కుల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ వీరమనేని సంపత్ రావు సేవలను గుర్తించి, నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ రెడ్డి ఆయనకు 'హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్' అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రావును మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొని మానవ హక్కుల పరిరక్షణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, జిల్లా కమిటీలోని వివిధ విభాగాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.